మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు చెరిపే సత్తా రేవంత్‌కు లేదు : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పల్లెపంగ నాగరాజు

నేరేడుచర్ల, నవంబర్ 9 : ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ఆనవాళ్లు కానరాకుండా చేసే సత్తా సీఎం రేవంత్ రెడ్డికి లేదని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పల్లెపంగ నాగరాజు అన్నారు. పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. గత పదేండ్లు కేసీఆర్ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలైన హామీలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి నాగార్జున, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్య శ్రీనునాయక్, సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగుల వంచ వాసు, కొత్త నాగయ్య, గరిడేపల్లి మండల సోషల్ మీడియా కార్యదర్శి నరేశ్ తదితరులున్నారు.

కేసీఆర్‌పై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు సరికావు : సతీశ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌యువజన నాయకుడు సతీశ్

పాలకవీడు, నవంబర్ 9 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి, పదవులన్నింటినీ గడ్డిపోచల్లాగా వదిలి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ తెచ్చిన రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సీఎం ఆయిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ప్రతిపక్ష నేత కేసీఆర్ చావును కోరుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అశోక్, పిచ్చయ్య, వీరబాబు, నవీన్, సతీశ్ పాల్గొన్నారు.

దళితుల పక్షాన పోరాడితే దాడులు చేస్తారా : రామ్ సైదులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు

గరిడేపల్లి, నవంబర్ 9 : మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం 2వ విడుత నిధులు మంజూరు చేయాలని హుజూరాబాద్‌లో వేలాది మంది దళితులతో కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే దాడులు చేస్తారా అని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్‌సైదులు ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేయడం రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. దళితుల జీవితాల్లో వెలుగు నింపాలని కేసీఆర్ ఉన్నతమైన లక్ష్యంతో దళితబంధు ప్రవేశపెడితే సీఎం రేవంత్‌రెడ్డి 2వ విడుత నిధులు విడుదల చేయకుండా వివక్ష చూపుతున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, పల్లెపంగు నాగరాజు, పెరుమళ్ల సతీష్, ఇంతియాజ్,రాం, మధు, అంజి తదితరులున్నారు.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం : జూలకంటి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

గరిడేపల్లి, నవంబర్ 9 : ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తాళ్లమల్కాపురం గ్రామంలో శనివారం సీపీఎం మండల 8వ మహాసభకు యానాల సుశీల నందిపాటి మట్టయ్య అధ్యక్షులుగా వ్యవహరించగా రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం కులం, మతాల పేరుతో ప్రజల ఐక్యతకు భంగం కలిగిస్తుందని మండి పడ్డారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, అనంతు ప్రకాశ్, బ్రహ్మం, కే.నగేశ్, వట్టెపు సైదులు పాల్గొన్నారు.

'ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల్లేవు'

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నడిగూడెం, నవంబర్ 9 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు లేవని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, మట్టిపెల్లి సైదులు, నరసింహారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కోరట్ల శ్రీనివాస్, ఆంజనేయులు, కిశోర్ పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

చిలుకూరులో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట టౌన్ : 39వ వార్డులో సర్వే తీరును పరిశీస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట : 9వ వార్డులో సర్వే తీరును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్

హుజూర్‌నగర్/చిలుకూరు : హుజూర్‌నగర్ పట్టణంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసీల్దార్ నాగార్జునరెడ్డి ఉన్నారు. చిలుకూరు మండలంలో సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ ధ్రువకుమార్ ఎంపీడీఓ గిరిబాబు పాల్గొన్నారు.

సూర్యాపేట : సమగ్ర సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలసి జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అధికారులు హాజరయ్యారు.

చివ్వెంల : మండల కేంద్రంలో సర్వే తీరును ఆర్డీఓ వేణుమాధవ్ పరిశీలించారు. తాసీల్దరా కృష్ణయ్య, ఎంపీడీఓ చక్రాల సంతోశ్‌కుమార్, ఆర్ఐ శ్రీను పాల్గొన్నారు.

మఠంపల్లి : కుటుంబ సభ్యుల వివరాలు గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తాసీల్దార్ మంగా రాథోడ్ ఎన్యుమరేటర్లు, అధికారులు సూచించారు. మండల కేంద్రంలో శనివారం ఆమె సర్వేను పరిశీలించి మాట్లాడారు.

మఠంపల్లిలో సర్వే అధికారులకు సూచనలిస్తున్న తాసీలార్ మంగా రాథోడ్

పాలకవీడు : మండల కేంద్రంలో సర్వేను తాసీల్దార్ పోలె కమలాకర్ ప్రారంభించారు. ఎంఈఓ ఇంజమూరి కాటయ్య, పంచాయతీ కార్యదర్శి రావుల నరేందర్ ఉన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని జగన్నాథ్ తండాలో ఇంటింటా సర్వేను తాసీల్దార్ సైదులు పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్ ఉన్నారు.

చింతలపాలెం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సర్వేపై తాసీల్దార్ సురేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు ఎంపీడీఓ ఇమామ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాసీల్దార్ సరిత ఉన్నారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని 48వార్డులో సర్వేను మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మెప్మా ఆర్పీ సంధ్యారాణి, బి.రామకృష్ణ, దశరథ పాల్గొన్నారు. 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ సర్వే తీరును పరిశీలించారు. వార్డు అధికారి మధు, సర్వే ఇన్‌చార్జి రవి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు. 39వ వార్డులో అడిషనల్ కలెక్టర్ రాంబాబు సర్వే తీరును పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌నాయక్, గోపారాపు రాజు ఉన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించి మాట్లాడారు. తాసీల్దార్ దయానందం, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు ఉన్నారు.

మద్దిరాల : మండలంలో సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లకు తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి సర్వే పత్రాలను అందించి మాట్లాడారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట రూరల్, నవంబర్ 9 : పగలు సైకిల్‌పై రెక్కీ నిర్వహించి, రాత్రి తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ కార్యాలయంలో డీఎస్పీ రవి శనివారం కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన కొండెపూడి రామకృష్ణ తెలంగాణ, ఏపీల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. జనగాం క్రాస్‌రోడ్డులో అనుమానస్పదంగా తిరుగుతన్న రామకృష్ణను పోలీసులు పట్టుకొని విచారించగా దొంగతనాలను అంగీకరించినట్లు పేర్కొన్నారు. జూన్ నెలలో పీఎన్ఆర్ టౌన్‌షిప్, అక్టోబర్ 31న వజ్రా టౌన్ షిప్‌లో దొంగతనాలు చేసినట్లు తెలిపారు. పగలు సైకిల్‌పై తిరుగుతూ తాళం వేసిన ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీకి పాల్పడతాడన్నారు. నేరస్తుడిపై మొత్తం 40 కేసులు నమోదు కాగా చర్లపల్లి జైలులో రెండున్నరేండ్లు ఉన్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి 117.3 గ్రాముల బంగారం, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. సమావేశంలో సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలూనాయక్, సిబ్బంది సుదర్శన్, వేణు, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

విద్యార్థినికి ఆర్థికసాయం అందిస్తున్న ఎన్ఆర్ఐ మిత్ర బృందం

తుంగతుర్తి, నవంబర్ 8 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని శిగ గౌతమికి శనివారం పలువురు ఆర్థిక సాయం చేశారు. ఎన్ఆర్ఐ కసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి రూ.10వేలు, తుంగతుర్తి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది రూ.22వేలు, వందనపు వెంకటేశ్వర్లు తన భార్య పద్మ జ్ఞాపకార్థం రూ.5001/-లు అందించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనునాయక్, పోలీసు సిబ్బంది, ఎన్ఆర్ఐ కసిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మిత్ర బృందం జోశ్, నవీన్, దేశబోయిన హరీశ్, సంతోశ్, వెంకన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ అండర్ పాస్ సమీపంలో సర్వీస్ రోడ్డు వెంట పేరుకుపోయిన చెత్త

డంపింగ్ యార్డులా సర్వీస్ రోడ్డు!

కోదాడ రూరల్, నవంబర్ 9 : పట్టణ పరిధిలోని గుడిబండ, హుజూర్‌నగర్ రోడ్లు వద్ద గల ఎన్‌హెచ్ 65 వెంట ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సర్వీసు రోడ్లు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. వ్యాపారస్తులు, వార్డుల్లో సేకరించిన చెత్తను మున్సిపాలిటీ వారు సర్వీస్ రోడ్ల వెంట వేయడంతో, మొత్తం పేరుకపోయి దుర్వాసన వస్తున్నదని వాహనదారులు అంటున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించి మరోసారి అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

మండల వాసికి డాక్టరేట్

పెండెం నరేందర్

చిలుకూరు, నవంబర్ 9 : మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన పెండెం నరేందర్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలో లైబ్రరీ ఇన్ఫర్మేషన్ విభాగం నుంచి డాక్టర్ పవన్ కుమార్ పర్యవేక్షణలో నీడ్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ఆఫ్ ఎల్ఐఎస్ ప్రొఫెషనల్ ఆఫ్ అకాడమిక్ లైబ్రరీస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ఇచ్చినట్లుగా ఆయన తెలిపారు.

12న మట్టపల్లిలో బహిరంగ వేలం

మఠంపల్లి, నవంబర్ 9 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిల్వ ఉన్న తలనీలాలు స్వాధీనం చేసుకునేందుకు గాను ఈ నెల 12న మధ్యాహ్నం 12గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

కుల గణన చేపట్టాలి
- ధనుంజయనాయుడు

గరిడేపల్లి, నవంబర్ 9 : కేంద్రం చేపట్టబోయే జనగణనలో కుల గణన కూడా చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు ఉద్యోగ రిజర్వేషన్లలో 50శాతం, పంచాయతీ రాజ్ వ్యవస్థలో 50శాతం రిజర్వేషన్లను పెంచాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

మద్దిరాల, నవంబర్ 9 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకన్న తెలిపారు. మండలంలోని కుక్కడం గ్రామంలో దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన చిర్ర రవి అనే వ్యక్తి గ్రామస్తుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశాడు. ఆ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి తన బైక్‌పై తరలిస్తుండగా నమ్మదగిన సమాచారంతో దాడులు జరిపి క్వింటా బియ్యాన్ని పట్టుకొని, బైక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. రవిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

అట్రాసిటీ కేసు విచారణ

మద్దిరాల, నవంబర్ 9 : మండలంలోని చిననేమిల గ్రామానికి చెందిన సుంచు అయిలయ్య ఇచ్చిన ఫిర్యాదుతో మండల పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారు. కేసు నమోదుపై సూర్యాపేట డీఎస్పీ రవి గ్రామంలో శనివారం విచారణ చేపట్టారు. కేసుకు దారితీసిన సంఘటన స్థలాన్ని, వివరాలను ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి పి.శ్రీవాణి

దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర కీలకం

- లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి పి.శ్రీవాణి

సూర్యాపేటటౌన్, నవంబర్ 9 : దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి పి.శ్రీవాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని జేకే రెసిడెన్సీలో సీనియర్ న్యాయవాది కేవీ రామలింగారెడ్డి ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టపరమైన మార్పులతో పాటు, అభివృద్ధి, చట్టాల మార్పుపై అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి, కక్షిదారులకు సరైన న్యాయ చేయగలుగుతారన్నారు. ప్రతి న్యాయవాది చట్టాలు, మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళా న్యాయవాదులు ఈ సదస్సుకు రావడం ఆనందంగా ఉందని ప్రతి కార్యక్రమంలో వారు ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఐఏఎల్ జాతీయ జనరల్ సెక్రటరీ బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్, కేవీఎల్, విద్యాసాగర్‌రెడ్డి, నూకల సుదర్శన్‌రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, నాతి సవిందర్, బొమ్మగాని శ్రీనివాస్, తాళ్లపల్లి సత్యనారాయణ, తొగిటి మురళి, గుగులోతు రాజారాం, గుండ్రాల అశోక్, జటంగి వెంకటేశ్వర్లు, సత్యనారాయణపిళ్లై, వి.వెంకటేశ్వర్‌రావు, రాధాకృష్ణ, అనంతుల సందీప్ పాల్గొన్నారు.

నడిగూడెంలో జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

నడిగూడెం, నవంబర్ 9 : 10వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, జనగాం జిల్లాలోని గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొననున్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర పోటీలతో పాటు స్పోర్ట్స్ మీట్ కూడా నిర్వహించనున్నారు. మొత్తం 9 పాఠశాలల నుంచి సుమారు 765 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిసింది. క్రీడల నిర్వహణ ఏర్పాట్లను జోనల్ అధికారి విద్యారాణి శనివారం పరిశీలించారు. పోటీలను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్ : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

పెన్‌పహాడ్, నవంబర్ 9 : మాయమాటలు చెప్పి కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో శనివారం నిర్వహించిన సీపీఎం 8వ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నెమ్మాది వెంకటేశ్వర్లు, సైదులు, ఏకలక్ష్మి, వెంకన్న ఉన్నారు.

ఉర్దూ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

ఉర్దూ దినోత్సవం

హుజూర్‌నగర్, నవంబర్ 9 : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం ఉర్దూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉర్దూ ఆకారంలో కూర్చొని అలరించారు. ప్రిన్సిపాల్ రెహానా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటం : వెంకటేశ్వర్‌రావు

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న మాస్‌లైన్ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 9 : సమాజంలో దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు, దీంతో శోషలిస్టు వ్యవస్థను ఏర్పర్చుకోవడమే అమరవీరులకు మనం అర్పించే నివాళి అని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోకినేపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారా ర్యాలీ నిర్వహించి గాంధీపార్కులో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అధ్యక్షతన జరిగిన కారింగుల వెంకన్న, ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహానికి భూమిపూజ

నాగారంలో భూమిపూజ నిర్వహిస్తున్న గౌడ కులస్తులు

నాగారం, నవంబర్ 9 : మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శనివారం గౌడ కులస్తులు భూమిపూజ చేశారు. బందారపు వెంకటయ్య, బాలగాని మురళి, అనంతుల యాదగిరి, పాముకుంట్ల అంజయ్య, బాలగాని నవీన్, ఖమ్మంపాటి చంద్రయ్య, అనంతుల లాలు, అనంతుల ముత్తయ్య, నారాయణ పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : వీరయ్య

నేరేడుచర్ల, నవంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లల పంపిణీలో నిబంధనలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మత్స్య సహకార సంఘం జిల్లా ప్రమోటర్ పేరబోయిన వీరయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖ సొసైటీలను ప్రోత్సహించేందుకు నాణ్యమైన ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్‌కు అప్పగించిందన్నారు. కానీ నిబంధనల ప్రకారం కాకుండా అప్పుడే పుట్టిన చిన్న పిల్లలను అందిస్తున్నారని, 10వేల చేప పిల్లలను అందిచాల్సి ఉండగా కేవలం వెయ్యి మాత్రమే అందిస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. సొసైటీ సభ్యులు సొంతంగా కొనుగోలు చేసి తీసుకొస్తున్న చేప పిల్లలు బాగున్నాయని, కాంట్రాక్టర్ పంపిణీ చేసేవి నాణ్యత లోపంగా ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇండెంట్‌లో ఉన్న సైజు, రకాలు, పంపిణీ చేయాల్సిన సంఖ్య ప్రకారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.